# 2వ కొరింథీ పత్రికలోని జీవిత సూత్రములు

## (Principles of Life in 2nd Corinthians)

అకయనందున్న పరిశుద్ధులకు పౌలు వ్రాసిన నాలుగు పత్రికలను గురించి మనం తెలుసుకునియున్నాం. రెండవ పత్రిక మరియు నాలుగవ పత్రిక క్రొత్త నిబంధనలో నమోదు చేయబడ్డాయి. అవి 1 మరియు 2వ కొరింథీ పత్రికలనిపిలువ బడుతున్నాయి. ఈ పాఠాల క్రమంలో 1వ భాగం మరియు 2వ భాగం వివరణాత్మక సామీప్యం కోసం అంకితం చేయబడ్డాయి. 1వ భాగం మూడవ పాఠంలోని ఉపోద్ఘాతం దయచేసి చదవండి 3, 4 భాగాలు వ్యాఖ్యాన శాస్త్రానికి అంకితం చేయబడ్డాయి. ఈ లేఖనాల భావాన్ని గూర్చి నేడు మనకొరకు మనం ఆలోచన చేస్తున్నాము. క్రిందివ్వ బడినవి మనం 1 కొరింథీ పత్రికలో నేర్చుకొనిన కొన్ని సూత్రాలు. మనం 2వ కొరింథీ చదువుతుండగా వీటిని మన మనస్సులో ఉంచుకొందాము.

1. 3వ భాగం.
   1. దేవుని కుమారులు మరియు కుమార్తెల కోసం ఉద్దేశించబడిన దేవుని మర్మమైయున్న జ్ఞానం క్రీస్తునందు పని చేసింది (1 కొరింథీ. 1:30; 2:7; 2 కొరింథీ. 6:18).
   2. దేవుని సంఘమందలి విభజన దైవత్వానికి అంగీకారయోగ్యమైనది కాదు ఎందుకంటే,
      - ఎ. సభ్యులు తిరిగి జన్మించినప్పుడు దేవుని రాజ్యంపై ఉన్న యేసు పరిపాలనలోకి మార్చబడ్డారు (1 కొరింథీ. 4:20; 15:24).
      - బి. వారు భూమి మీద దేవుని ఆలయమైయున్నారు (1 కొరింథీ. 3:16, 17; 2 కొరింథీ. 6:16).
      - సి. సంఘము క్రీస్తు శరీరము (1 కొరింథీ. 12:12-14).
      - డి. పైన చెప్పబడిన వేదాంతాలన్నియు "కొయినోనియా" అనే గ్రీకు పద ఉద్దేశాన్ని ఏర్పరుస్తాయి. అది సహవాసంగాను, సమిష్టిగా పంచు కోవడంగాను అందరూ ఒకచోట చేరడంగాను తర్జుమా చేయబడింది.
   3. సంఘం తన స్వంత వ్యాజ్యెములను సరిచేసుకుని శరీరమందున్న సభ్యుల ప్రవర్తనలో పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యతను కలిగియుంది (1 కొరింథీ. 5:4, 5; 6:1, 7).
2. 1 కొరింథీలో ఒకటవ నుండి ఆరవ అధ్యాయం వరకు పౌలు బోధించిన ఇతర సూత్రాలను గుర్తు చేసుకోవడానికి 3వ భాగం, ఏడవ పాఠంలో 1-10 వరకు వున్న సంగతులను 4వ భాగాన్ని మరలా చూడండి.

1. వివాహ నిబంధనలు అనేవి దేవునికి, పురుషునికి మరియు స్త్రీకి మధ్య ఉన్నాయి. వివాహ సంబంధానికి బయట ఉన్న అన్ని లైంగిక సంబంధాలు వాటిలో పాలుపంచుకునే వారి శరీరాలకు వ్యతిరేకమైన పాపములైయున్నాయి.
2. పరిపక్వతగల మానవులందరి మనస్సాక్షుల పని విధానం ఒక కోర్టు రూములో జరిగే దృశ్యంద్వారా అర్థం చేసుకోబడుతుంది. కోర్టురూము దృశ్యములో తేడా ఏమిటంటే మన అంతరంగములో జరుగుదానిలో మనలో ప్రతి ఒక్కరం మనకు మనమే న్యాయాధిపతి, కోర్టు పంచాయితీ వ్యక్తి, ఫిర్యాది, న్యాయవాది మరియు సాక్షి (1 కొరింథీ. 10:27-30).
3. "అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు" అని పౌలు చెప్పిన మాట క్రొత్త నిబంధనలోని జీవ నియమాన్ని గూర్చిన స్పష్టమైన అవగాహనను కోరుతుంది (1 కొరింథీ. 6:12; 10:23). మానవుల ఆత్మ కొరకైన **జీవ నియమం** అనేది మన ఆత్మ నివసించే శరీరాన్ని వివరించే **ప్రకృతి నియమం**వలె అదే విధమైన నియమానికి సంబంధించినదై వుంది.
4. పరిపక్వతగల ప్రజలకు రెండు వేర్వేరు రాజ్యాలు అందుబాటులో వున్నాయి; "లోక రాజ్యం" మరియు "క్రీస్తునందు" అనే రాజ్యం (1 కొరింథీ. 12:12,13). ప్రేమను సాధకం చేసే క్రైస్తవులు లోకంలో నివసించే ప్రజలకు ఉప్పు మరియు వెలుగైయున్నారు (1 కొరింథీ. 13:2). కొంత మందినైనా రక్షించాలని మనం ప్రజలందరికీ అన్ని విధాలుగా మారటానికి నేర్చుకుంటాం (1 కొరింథీ. 9:22). దీని అర్థమేమిటంటే మనం మన విలువ పద్ధతిని "ప్రక్కన పెడతాం," గనుక మనం ప్రజలకు సువార్తను పంచేలా వారు మనల్ని అనుమతిస్తారు; అయినా సరే, మనం జీవ నియమాన్ని ఎన్నడూ "ప్రక్కన పెట్టము" (1 కొరింథీ. 9:21).
5. మృతుల పునరుత్థానం అనే సిద్ధాంతంలో ఉన్న క్రైస్తవుని నిరీక్షణ "దేవునిచేత" ఇవ్వబడిన భద్రత కొరకైన మన అవసరతను సంతృప్తిపరుస్తుంది.

5వ భాగంలోని పాఠాలు 2వ కొరింథీ పత్రిక నుండి మనం పొందిన జీవ సూత్రాలను గూర్చి వున్నాయి. ఇవి 1 మరియు 2 భాగాలలో మనం చేసిన వివరణాత్మక శాస్త్రంపై ఆధారపడివుంటాయి. మన వివరణాత్మకశాస్త్రం మన వ్యాఖ్యాన సహిత శాస్త్రాన్ని నియంత్రిస్తుంది. ఒక లేఖనం ఎన్నడూ ఇవ్వని అర్థాన్ని ఇప్పుడూ ఇవ్వదు. How to read the Bible for all its Worth (హౌటు రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్) by Fee and Stuart చూడండి.

1వ కొరింథీ పత్రిక పదహారవ అధ్యాయం మరియు 2వ కొరింథీ పత్రిక ఒకటి మరియు రెండు అధ్యాయాలు చాలా వరకు వివరణాత్మక పని కోసమే వున్నాయి. 2వ భాగంలో వున్న "2వ కొరింథీ పత్రికలోని పౌలు సాహిత్యపరమైన శైలి" అనే ఐదవ పాఠం 1వ కొరింథీ పత్రిక నుండి 2వ కొరింథీ పత్రికలోనికి మనం వెళ్లడానికి సహకరించేలా అంకితం చేయబడింది. మొదటి పెద్ద ఆలోచన పెద్ద అంశం 2వ కొరింథీ పత్రికలో ఒకటవ అధ్యాయం నుండి ఏడవ అధ్యాయం వరకు ఉంది. అపొస్తలుడైన పౌలు మరియు అకయలోని దేవుని సంఘసభ్యుల మధ్య ఉన్న సంబంధాన్ని సరిచేసిన తర్వాత, అతడు ఈ అధ్యాయములో యెరూషలేములోని పేద పరిశుద్ధుల కొరకైన చందా విషయాన్ని ప్రస్తావించాడు. ఈ రెండవ అంశం ఎనిమిది మరియు తొమ్మిది అధ్యాయాలలో కనబడుతుంది. చివరిగా, పత్రికలన్నిటిని మనం చదువవలసిన సందంరభమును గూర్చి పది నుండి పదమూడవ అధ్యాయం వరకు ఉన్న వాక్య భాగంలో నేర్చుకుంటాము. 1వ భాగం, మూడవ పాఠంలో వున్న "మీరు, మేము, వారు" అనే చార్టులను మరలా చూడండి.

"రచయిత శైలిని వెంబడించటం" అనేది మన కొరింథీ పత్రికల అధ్యయనంలో మనం ఏ మాత్రం విడిచిపెట్టకూడని వివరణాత్మక సూత్రం. 1వ కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాలలోవలెనే పౌలు, 2వ కొరింథీ పత్రికలో "అతిశయించుట" అనే పదాన్ని ఉపయోగిస్తాడు. 2వ కొరింథీ పత్రికలో కొన్ని ముఖ్యవిషయాలను వ్యాప్తిచేయుటకు పౌలు ఈ సాంకేతిక పదాన్ని వాడాడు. అతిశయం అనే పదం కనిపించే ప్రతీ సారి పాఠకుని మనస్సుకు ఒక చిత్రాన్ని తీసుకురావడానికి పౌలు ఈ "అతిశయం" అనే పదాన్ని నిర్మించాడు. పౌలు యిర్మీయా 9:24 నుండి ఈ చిత్రాన్ని తీసుకొచ్చాడు. "అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను" (1 కొరింథీ. 1:31; 2 కొరింథీ. 10:17). వ్యతిరేకులకు వెల్లడియగునట్లు దానిని అందరికి అర్ధమయ్యేలా అతడు నొక్కిచెప్పాడు. సాతాను ప్రజలు అపొస్తలునిగా అతని పిలుపుతో సమానంగా ఎంచుకొంటున్నారు. ఈ దృశ్యములో వారు తెర వెనుక ఉండి పని చేస్తున్నారు. వారు సంఘంలోని కొంత మంది సభ్యుల బలహీనతలను ఉపయోగించు కున్నారు. కొరింథులోని దేవుని ప్రజల్ని విభజించి గెలిచే నిమిత్తం వారు పౌలుకు అపఖ్యాతి తీసుకురావాలని కోరారు.

దయచేసి 2వ భాగం, మూడవ పాఠాన్ని మరలా చూడండి. పౌలు శైలిని గూర్చి మనం విడిచిపెట్టకూడని మరొక అంశం ఉంది; కాబట్టి, ఈ క్రింద **సంగ్రహణ** 2వ భాగం, ఐదవ పాఠం నుండి చేర్చబడింది:

*పౌలు తన పత్రిక పట్ల సంఘం యొక్క స్పందన ఏమిటో చూడమని తీతును పంపాడు. అతడు తీతును త్రోయలో కనుగొనలేదు గనుక అతడు మాసిదోనియకు వెళ్లాడు. బహుశ అతడు అక్కడ నుండే 2వ కొరింథీ పత్రికను వ్రాసి యుంటాడు. ఒక్క మనిషి కాకుండా సంఘమంతయు మారుమనస్సు పొందారనే శుభవార్తతో తీతు వచ్చాడు. "ఆ కార్యమును గూర్చి సమస్త విషయములోను మీరు నిర్దోషులై యున్నారని ఋజువు పరచుకొంటిరి" (2 కొరింథీ. 7:11) అని వినుటకు పౌలు చాలా ఆశపడ్డాడు.*

*ఈ ఏడు అధ్యాయాలలో ఉన్న పౌలు శైలి యొక్క ఆవశ్యకతను మనం పరిగణిద్దాం. అతడు తాను మాసిదోనియకు వెళ్తునట్లు సంఘానికి తెలియపర్చాడు ఎందుకంటే అతడు త్రోయలో తీతును కనుగొనలేదు (2 కొరింథీ. 2:12). అతడు మొదట శుభవార్తతో వచ్చినప్పుడు ఒకవేళ తీతు గనుక పౌలును త్రోయలో గాని లేదా మాసిదోనియలో గాని కలిసుంటే, ఈ నాటకం అంతా 2వ కొరింథీ పత్రిక నుండి తొలగించబడియుండేది. మరొక ఆలోచన, తీతు వచ్చినప్పుడు, పౌలు తాను వ్రాసిన దానిని చింపివేసి, ఎనిమిదో అధ్యాయంతో ప్రారంభమయ్యే ఒక క్రొత్త పత్రికను ఎందుకు వ్రాసియుండకూడదు? మొదటి ఏడు అధ్యాయాలలో చాలా బరువైన నాటకంతో ఎందుకు ఇబ్బంది పెట్టాలి?*

*అతడు పత్రికను ప్రారంభించలేదు. అలా, ఎందుకని? తీతు రానంత వరకూ అతడు పత్రిక వ్రాయలేదని మనం ఊహిద్దాం. బహుశా అతడు చెప్పాలని కోరుకుంటున్న కొన్ని విషయాలను అతడు కలిగియున్నాడు మరియు అతడు అవి చెప్పబడునట్లు ఈ శైలిని ఎంచుకున్నాడు. మూడో అధ్యాయం మొదలుకొని ఆరో అధ్యాయం వరకూ పౌలు ఏమి వ్రాసాడో అది మనుష్యుల జ్ఞానాన్ని గూర్చి అతిశయించు తీవ్ర సమస్య వైపు త్రిప్పబడినది. ఇది క్రీస్తు శరీరంలో విభజనకు దారితీసింది.*
**సంగ్రహణ ముగింపు.**

2వ కొరింథీ పత్రికలోని ఈ ఉపొద్ఘాతమందు పైన చెప్పబడిన సంగతులు ఈ పత్రికను చదవడానికి చారిత్రకముగా ప్రత్యేకమైనవి. మనం బైబిలులోని పత్రికలను చదువుతుండగా మన మనస్సులో ఉంచుకోవాల్సిన కొన్ని విశాల దృక్పథాలున్నాయి. మనలో ప్రతి ఒక్కరిని దేవుడు ఎందుకు మరియు ఎలా సృష్టించాడు అనే రెండు సంగతులను మన మనస్సులో ఉంచుకోవాలి. ఆయన తన నిత్యరాజ్యంలో మనం పిల్లలుగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మనల్ని సృష్టించాడు (హెబ్రీ. 2:10-13). శ్రమల వలనైన క్రమశిక్షణ లేకుండా పిల్లలు అభివృద్ధి చేందలేరని వారి తలిదంద్రులు అర్థం చేసుకొంటారు. అదే ఉద్దేశముతో దేవుడు తన పిల్లలు అభివృద్ధి చెందాలని శ్రమలను ఉపయెగిస్తాడు (హెబ్రీ. 12:4-13; 2 తివెూతి 3:12-17). దయచేసి 1వ భాగం, ఐదవ పాఠంలో ఉన్న చార్టును మరలా చూడండి. లేఖనాల కొరకైన సందర్భము, పైనచెప్పిన ఉద్దేశాలు మరియు దేవుడు మనలను ఎందుకు సృజించాడు అను సంబంధములో అర్థం చేసుకోబడాలి. 2వ భాగం, మొదటి పాఠములోని చార్టును దయచేసి చూడండి. 2 కొరింథీ 1:1-2:17లో కొన్ని ఆత్మీయ సూత్రాలు పొందుపరచ బడినవి; అయినప్పటికి, అవి 2వ భాగం, ఐదవ పాటం సందర్భములో అర్థం చేసుకొనబడతాయి.

5వ భాగంలోని పాఠాల పేర్లు క్రింద వున్నాయి:

| | |
|---|---|
| ఒకటవ పాఠం. | **శ్రమ మరియు ప్రోత్సాహంలో క్రైస్తవుని సహవాసం.** |
| రెండవ పాఠం. | **శుద్ధమనస్సాక్షిగల క్రైస్తవుని అతిశయం.** |
| మూడవ పాఠం. | **సంబంధాలను నిర్వహించుట.** |
| నాలుగవ పాఠం. | **సమాధానపరచు పరిచర్య.** |
| ఐదవ పాఠం. | **ఉత్సాహముగా ఇచ్చువానిని దేవుడు ప్రేమించును.** |
| ఆరవ పాఠం. | **నేను తప్పక అతిశయించాలంటే?** |
| ఏడవ పాఠం. | **దుర్గములను పడద్రోయజాలినంత దైవిక బలము.** |